# వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 45 బుధవారం | 09 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో

## జీవం ఉట్టిపడాలి

- కాళోజీ కళాక్షేత్రంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- కలెక్టర్ తో కలిసి నిర్మాణ పనుల పరిశీలన

# రామ రామా.. ఇదేంది శ్రీనివాసా..?





| | | |
|---|---|---|
| రామా సాంబమూర్తి<br>RAMA Sambhamurthy<br>Mob: 9440420444 | గుజ్జర్ జగదీశ్వర్<br>Gujjar Jagadeeshwar<br>Mob: 9440426444 | రామా కృష్ణమూర్తి<br>Rama Krishanamurthy<br>Mob: 9342573744 |
| రామా రాజేశ్వరి<br>Rama Rajeshwari<br>Mob: 9177101155 | రామా హేమలత<br>Rama Hemalatha<br>Mob: 9177101188 | రామా సునీల్<br>Rama Sunil<br>Mob: 9494104141 |
| రామా రాకేష్<br>Rama Rakesh<br>Mob: 9440425444 | రామా రాజేష్<br>Rama Rajesh<br>Mob: 9440445500 | రామా అవినీష్<br>Rama Avineesh<br>Mob: 9885999988 |
| గుజ్జర్ అవినాష్<br>Gujjar Avinash<br>Mob: 9740609999 | గుజ్జర్ హరీష్<br>Gujjar Harish<br>Mob: 944044 | |



- స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ స్టేట్ పద్మశాలి సంఘం ఏర్పాటు
- సభ్యత్వాల పేరుతో కోట్లు వసూలు
- రామా శ్రీనివాస్ ఒంటెద్దు పోకడలతో విసుగెత్తుతున్న పద్మశాలీలు

ఆయన నటుడు కాదు.. కానీ మెగాస్టార్ లెవల్లో నటిస్తాడు.. అందగాడు అసలే కాదు కానీ అద్దినట్లు మాట్లాడుతాడు.. ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తాడు.. డబ్బుల కోసం ఎలాంటి పనులకైనా ఒడిగడుతాడు.. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకున్నట్లు కనిపిస్తాడు.. తుదకు ఆయన ఏది చేయాలనుకుంటారో అదే చేస్తాడు..ఎదుటివారి మాటకు, అభిప్రాయాలకు విలువే ఉండదు.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుందామన్న సోయి అసలే ఉండదు.. పైగా వారిపై నిందలు వేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ప్రపంచం డబ్బుతో నడుస్తోంది.. దానితో ఏదైనా సాధించగలనని భ్రమపడుతుంటాడు. ఆయనే తెలంగాణ స్టేట్ పద్మశాలి సంఘం వ్యవస్థాపకుడు రామా శ్రీనివాస్. ఆయన చెప్పిందే వేదం.. ఆయన పాటించేదే ధర్మం అన్నట్లుగా ఉన్న వ్యవహార శైలితో పద్మశాలీలు విసుగెత్తిపోతున్నారు. ఎదుటివారి అవసరాలను గుర్తించి బుట్టలో వేసుకొని వారిని నట్టేట ముంచడం శ్రీనివాస్ నైజమని ఆయన బాధితులు వాపోతున్నారు. - వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి

2లో..



2లో

అంతర్జాతీయ మెజీషియన్ సదస్సుకు..

## ఓరుగల్లు ముద్దుబిడ్డ వినయ్

13,14తేదీల్లో ప్రదర్శనలు



8లో

## నా మట్టి.. నా దేశం అని గర్వించాలి

- మొక్కలను నాటి వనాలను పెంచితేనె పల్లెలకు అందం
- మోడీ నినాదం ప్రజల గుండెల్లో గూడు కట్టుకోవాలి
- బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

## స్మార్ట్ పనుల్లో వేగం పెంచండి

- మేయర్ గుండు సుధారాణి
- 40వ డివిజన్ లో క్షేత్ర స్థాయి పరిశీలన



2లో

# రామ రామా.. ఇదేంది శ్రీనివాసా!



**స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ స్టేట్ పద్మశాలి సంఘం ఏర్పాటు**

**సభ్యత్వాల పేరుతో కోట్లు వసూలు**

**రామా శ్రీనివాస్ ఒంటెద్దు పోకడలతో విసుగెత్తుతున్న పద్మశాలీలు**

**వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి :** వరంగల్ రామన్నపేటకు చెందిన రామా శ్రీనివాస్ చేష్టలతో పద్మశాలీలు విసుగెత్తిపోతున్నారు. ఈ ఏడాది తొలినాళ్లలో తెలంగాణ స్టేట్ పద్మశాలి సంఘం (టీఎస్పీఎస్)ను స్థాపించి తన ఇంటి నెంబరు పైనే సంఘం రిజిస్ట్రేషన్ చేయించారు. అంతకు ముందే రాష్ట్రం, దేశంలో పద్మశాలీ సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల్లో వేల సంఖ్యలో సభ్యత్వాలున్నాయి. పద్మశాలీల కులస్తులు అనేకులు ఈ సంఘాల్లో సభ్యత్వాలు తీసుకొన్నారు. అయితే, ఇటీవల కాలంలో రామా శ్రీనివాస్ స్వార్థ బుద్ధితో తెలంగాణ స్టేట్ పద్మశాలి సంఘం పేరుతో మరో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేశారని కులపెద్దలు విమర్శిస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న సంఘాలేవీ పద్మశాలీల సమస్యల కోసం పాటు పడలేదని, పద్మశాలీల సమస్యల పరిష్కార కోసం తాను కొత్త సంఘం ఏర్పాటు చేశానని ఆ కులస్తులను నమ్మించారు. ఒక్కో సభ్యత్వానికి రూ.వెయ్యి చొప్పున.. అందిన కాడికి వసూలు చేశారనే ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే వరల్డ్ పద్మశాలీ క్లబ్ ను స్థాపించి సభ్యత్వాల పేరుతో కోట్లు వెనకేసుకున్నారని, దానికి కూడా లెక్కలు లేవని తెలుస్తోంది. కానీ, ఎప్పుడు పద్మశాలీల సమస్యలపై గళమెత్తిన దాఖలాలు లేవు. కనీసం వారి సమస్యలపై స్పందించలేదంటే ఆయన విధానం అర్థం చేసుకోవచ్చు. ఆయనకో వంతపాడే బ్యాచ్ ఉంది. వారినే తన అనుచరులుగా చెప్పుకొని తిరుగుతుంటారు. వారికి డబ్బులు ఇచ్చి, పసందైన భోజనాలు పెట్టి దండాలు పెట్టించుకుంటారు. తన ఒంటెద్దు పోకడలతో పద్మశాలీ కులాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. అయితే, ఆయన చాలా విచిత్రమైన మనిషి.. అందరి మాట విన్నట్టు నటిస్తారు. కానీ ఆయన ఏది చేయాలనుకుంటారో అదే చేస్తారు. మొత్తానికి ఆయన చెప్పిందే వేదం.. ఆయన పాటించేదే ధర్మం అన్నట్లుగా వ్యవహార శైలీ ఉంటుంది. ఎదుటివారి అవసరాలను గుర్తించి తాను బుట్టలో వేసుకొని వారిని నట్టేట ముంచడం నైజమని ఆయన బాధితులు వాపోతున్నారు.



## కుటుంబాన్ని చూసుకోలేనోడు..

కుటుంబాన్నే చూసుకోలేనోడు.. ఇక ప్రజా సేవ ఏం చేస్తారని, సంఘాన్ని ఏమి ఉద్ధరిస్తారని రామ శ్రీనివాస్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎదుటి మనిషికి విలువ ఇవ్వడు. తన విలువ కాపాడుకోడు. పెద్దలన్న, కులపెద్దలన్న ఆయనకు చిన్న చూపు. డబ్బులే మనిషిని శాసిస్తాయనే అజ్ఞానంలో ఉన్న అపారమేధావి. సొంత కూతురు తండ్రి నడవడికను ధిక్కరించి ఆదర్శ వివాహం చేసుకొని దూరంగా వెళ్లిపోయింది. కుమారుడికి వివాహం అయినా.. కొన్నాళ్లకే విడాకుల వైపు దారితీసింది. ప్రస్తుతం ఆయన వైవాహిక జీవితం అంధకారంలో మగ్గుతోంది. స్వయంగా ఆయన కుటుంబ సభ్యులే శ్రీనివాస్ లీలలపై రెండు పేజీల కరపత్రం విడుదల చేశారంటే ఆయన ఏమాత్రం కుటుంబ విలువలు పాటిస్తాడో అర్థం చేసుకోవచ్చు. ఆయన అనైతిక, స్వార్థపూరిత నడవడికకు బాధపడుతూ వరల్డ్ పద్మశాలి క్లబ్ సభ్యత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు వారు ప్రకటించారు. మేమంతా ఒక వైపు రామ శ్రీనివాస్ ఒక్కడు మాత్రమే ఒకవైపంటూ ఆయనపై నిందారోపణలు చేశారు.

## వివాదాలకు కేరాఫ్..

రామా శ్రీనివాస్ వివాదాలకు కేరాఫ్ గా నిలుస్తున్నారు. కుటుంబంలో, తాను స్థాపించిన సంఘంలోనూ అనవసర విషయాల్లో తలదూర్చి అప్రతిష్ఠ పాలయ్యాడు. ఆయన చేష్టలు సంఘం సభ్యులను ఆగ్రహానికి గురి చేస్తున్నాయి. సంఘం పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నారు. పద్మశాలీలకు ఆయన ఇప్పటివరకు చేసిందేమి లేదు. కనీసం పద్మశాలీ కుటుంబాలు ఆపదలో ఉన్నా ఆదుకున్న పాపానపోలేదు. పోనీ సంఘాన్ని అభివృద్ధి చేశాడా అంటే అదీలేదు. సంఘానికి సభ్యత్వం రూపంలో వచ్చిన డబ్బులకు ఇప్పటి వరకు లెక్కపత్రం లేదంటే అతిశయోక్తికాదు. ఆయన ఏపనిచేసినా ఆయన ప్రయోజనాలు ముడిపడి ఉంటాయి. చుట్టూ నలుగురైదుగురు అనుచరులను వెంటేసుకొని 'హంగామా' చేస్తుంటారు. ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. ఆయనలో మరో కోణం దాగి ఉంది. సమయం వచ్చినప్పుడు దానికదే బయటపడుతుంది.

## పదవి కోసం పాకులాట..

రామా శ్రీనివాస్ తెలంగాణ పద్మశాలీ సంఘం పెట్టడం వెనుక భారీ కుట్రేదాగి ఉంది. ఆయన సంఘం ద్వారా తనకు బలగం, బలం ఉందని అధికార, అక్కరకు వచ్చే పార్టీల ముందు బలప్రదర్శన చేసేందుకు ఆరాట పడుతున్నారు. అంతేకాదు, ఎలాగైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఇవేవి కాకుంటే కనీసం కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కించుకోవాలని ఆరాటపడుతున్నాడు. కానీ, ఇంటా.. బయట సమస్యలు, వివాదాలతో పరుగులు తీస్తున్న రామా శ్రీనివాస్ ను ఎవరూ దగ్గరకు రానీయడం లేదు. ప్రస్తుతం పద్మశాలీలు ఆయనను దూరం పెడుతున్నారు. ఈ నెల 13న జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగే పద్మశాలీల రాజకీయ యుద్ధభేరీ తర్వాత ఆయన పనిపట్టే కార్యక్రమాన్ని అఖిల భారత పద్మశాలీ సంఘం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రామా శ్రీనివాస్ స్వార్థ రాజకీయాలకు ఏదో ఒకరోజు చరమగీతం తప్పదని పద్మశాలీ సంఘ పెద్దలు ముక్త కంఠంతో పేర్కొంటున్నారు.

# స్మార్ట్ పనుల్లో వేగం పెంచండి

**మేయర్ గుండు సుధారాణి**

**40వ డివిజన్ లో క్షేత్ర స్థాయి పరిశీలన**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలో చేపట్టిన స్మార్ట్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధిలోని 40 వ డివిజన్ ఉర్సు కరీమాబాద్ కమ్యూనిటీ హాల్ నుంచి సుభాష్ నగర్ ఆంజనేయ స్వామి ఆలయం వరకు కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ స్వామి, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనులు సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కీర్తి బార్ నుంచి గవిచర్ల క్రాస్ రోడ్డు వరకు రూ. 22 కోట్లతో స్మార్ట్ సిటీ నిధుల కింద చేపట్టిన పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. వాటర్ లీకేజీలు గుర్తించి వాటిని అరికట్టిన తదుపరి రోడ్డు నిర్మించాలన్నారు. బొడ్రాయి వద్ద ఓపెన్ మ్యాన్ హోల్ ను పరిశీలించిన ఆమె వెంటనే దానికి కవర్ వేయాలని ఆదేశించారు. సుభాష్ నగర్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయం వద్ద డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలంటూ సానిటరీ ఇన్ స్పెక్టర్ ను ఫోన్ లో ఆదేశించారు. ఉర్సు ప్రతాప్ నగర్ చెట్లోళ్ల గడ్డ వద్ద డ్రైనేజీ పూర్తిగా నిండి రోడ్డు పైకి మురికి నీరు ప్రవహిస్తోందని కార్పొరేటర్ మరుపల్ల రవి మేయర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్లాబ్ ను డ్రిల్ చేసి అట్టి సమస్యను పరిష్కరించాలని, శాశ్వత పరిష్కార నిమిత్తం డ్రైనేజీ నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, స్మార్ట్ సిటీ డీఈ రవికిరణ్, చల్లా ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పని చేసే సర్కారుకు మద్దతుగా నిలవాలి

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రేషన్ డీలర్ల కమిషన్ పెంచి, హెల్త్ కార్డులు, కరోనా సమయంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు డీలర్ షిప్ కు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు బుధవారం వరంగల్ మండల రేషన్ డీలర్లు ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకోసం అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే నరేందర్ కు రుణపడి ఉంటామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే నరేందర్ ఫ్లెక్సీలకు డీలర్లు క్షీరాభిషేకం చేశారు. తదనంతరం ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పనిచేసే సర్కారుకు మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ సర్కారు పని తీరుతో సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రేషన్ డీలర్లను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న కేసీఆర్ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు పెద్ద గోపి, ల్యాదేళ్ల వేణు గోపాల్, గజ్జి గోవర్ధన్, సోమేశ్వర్, కొమ్మయ్య, సాంబయ్య, రవీందర్, లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మెజీషియన్ సదస్సుకు..

# ఓరుగల్లు ముద్దుబిడ్డ వినయ్

## 13,14తేదీల్లో ప్రదర్శనలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నిరుపేద కుటుంబంలో జన్మించినా మట్టిలో మాణిక్యంలా తన ప్రతిభను చాటుతూ అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు బత్తుల వినయ్ కుమార్. ఏదో ఒకటి కాకుండా తను నచ్చిన, మెచ్చిన విద్య మెజీషియన్ గా ప్రదర్శనలు ఇస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. హనుమకొండ జిల్లాకు చెందిన వినయ్ కుమార్ కు కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ఈనెల 13, 14 తేదీలో నిర్వహించనున్న అంతర్జాతీయ మెజీషియన్ సదస్సుకు ఆహ్వానం అందింది. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మెజీషియన్ గా పలు ప్రదర్శనలు ఇస్తూ రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు గెలుచుకున్నారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను ప్రదర్శించబోతున్నారు. ఈ సందర్భంగా మెజీషియన్ బత్తుల వినయ్ కి విజయం కలగాలని ఓరుగల్లు ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ వెస్ట్ భీమారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జాయిన్ కావడానికి ఈనెల 16 చివరి తేదీ అన్నారు. అర్హులైన విద్యార్థినిలు స్వయంగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని నిరుపేద విద్యార్థినిలు వినియోగించుకోవాలన్నారు.

# సంఘటితంతోనే హక్కులు సాధ్యం




**వరంగల్ వాయిస్, శాయంపేట :** పద్మశాలి కులస్తులు సంఘటితంగా ఉండి, తమ హక్కులను సాధించుకోవాలని టీఆర్పీఎస్ మండల గౌరవ అధ్యక్షుడు, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీ ముందు బుధవారం పద్మశాలీల రాజ్యాధికార సాధన కోసం రాజకీయ పార్టీలకతీతంగా ఈనెల 13న కోరుట్లలో చేపడుతున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను చంద్రప్రకాష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు రాజకీయ పార్టీలు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, కేవలం ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో మన వాటా సాధించుకోవాలంటే అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీల ఓటు బ్యాంకు శక్తిని ప్రదర్శించాలని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు రాజకీయ గుర్తింపు ఇవ్వడమే కాక సీట్లు, టికెట్లు కేటాయించాలని అన్నారు. ఈనెల 13న కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి పద్మశాలీలు కుటుంబ సభ్యులతో సహా హాజరై లక్షలాది మందితో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు వావిలాల వేణుగోపాల ప్రసాద్, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, నాయకులు సామల మధుసూదన్, బాసాని లక్ష్మీనారాయణ, గుర్రం అశోక్, వంగరి సాంబయ్య, సామల మల్లయ్య, కందగట్ల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏవీవీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేడు ఏవీవీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంకు వారు "రిలేషన్ షిప్ మేనేజర్ "పోస్టుల కోసం కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం క్యాంపస్ ప్లేస్ మెంట్ రిక్రూట్ మెంట్ జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంకు ప్రతినిధి హర్షద్ మాట్లాడుతూ ప్రముఖ విద్యా సంస్థ అయిన ఏవీవీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్ మెంట్ నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ బుజేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టు విషయంలో పోటీ పరీక్షలలో పాల్గొంటూ వ్యక్తిత్వ లక్షణాలను మెరుగుపరుచుకొని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని కోరారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, 80మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ఆర్డీఎఫ్ విద్యార్థికి బంగారు పతకం



**వరంగల్ వాయిస్, కల్లెడ :** హనుమకొండలోని జవహర్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 7న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ పోటీలలో ఆర్డీఎఫ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఎస్.అక్షయ, సీఈసీ సెకండ్ ఇయర్ (అండర్-18) రన్నింగ్ విభాగంలో 100మీటర్స్ లో గోల్డ్ మెడల్ సాధించడం జరింగింది. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ మరియ వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, ఏఓ యాకాబ్రం, మూర్తి, భిక్షపతి, మహేందర్, మహిపాల్, అశోక్, శ్రీలత, లావణ్య, సత్యనారాయణ, మహేశ్, మౌనిక(పీఈటీ), కమలేశ్ (పీఈటీ), అధ్యాపక బృందం అభినందిచారు.

## జహీరుద్దీన్ అలీఖాన్ మృతికి జర్నలిస్టుల నివాళి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** సియాసత్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ అలీఖాన్ అకాల మరణానికి చింతిస్తూ శాయంపేట మండల జర్నలిస్టులు సంతాపం ఘటించి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మంగళవారం రాత్రి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొవ్వత్తులతో సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి న్యూస్ -10 ఎడిటర్ చెన్నా రామకృష్ణ, జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్ పాల్గొని సంతాపం ప్రకటించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షుడు బాల్నే తిలక్ బాబు మాట్లాడుతూ గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న సియాసత్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ గుండెపోటుతో మరణించడం బాధాకరమైన విషయమనీ అన్నారు. ఆయన మరణం పత్రికా రంగానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్ కుమార్, దుంపల మహేందర్ రెడ్డి, మంత్రి రమేష్, రంగు శ్రీధర్, కొత్తపల్లి నవీన్, కొమ్ముల సతీష్, బుచ్చిబాబు, వేణు, క్రాంతి, దేవ్ సింగ్, మల్లికార్జున్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆజాదీ కా అమృత్ సరోవర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంతో పాటు కొత్తగట్టు సింగారం, గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఆజాది కా అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి, కొత్తగట్టు సింగారం సర్పంచ్ పెంబర్తి సంతోష - మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు రత్నాకర్ రవూఫ్ అధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాసని విద్యాసాగర్, కిషన్ గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, మహిళ సంఘాలు, కిషన్ రెడ్డి, కికిడి రాజేందర్, కుకిడి శివాజీ, తోట ప్రభాకర్, పెంబర్తి రాజు, పెంబర్తి వినయ్, రమేష్, దుంపెటి రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

## బీజేపీ మహా జనసంపర్క్ అభియాన్



**వరంగల్ వాయిస్, పరకాల :** మహా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గీసుగొండ మండలం ఎల్కుర్తి గ్రామంలో బిజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డా.పెసరు విజయచందర్ రెడ్డి ప్రభావశీల వ్యక్తులను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9ఏళ్ల సుపరిపాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, వరంగల్ జిల్లా కార్యదర్శి ములుగురీ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జ్ గట్ల భిక్షపతి, పరకాల అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ బూర నాగరాజు, గీసుకొండ మండల సీనియర్ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, తుమ్మనపల్లి శంకర్రావు, చల్ల కుమార్, బత్తుల సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. 60మంది గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జీ సంక్షేమశాఖ అధికారి హైమావతి మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని చెప్పారు. ఆకు కూరలు, ఎక్కువగా తినాలని చెప్పారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. అందుకోసం పుట్టిన శిశువుకు తల్లి పాలు పట్టించాలని, ఆరునెలలకు తగ్గకుండా తల్లిపాలు తాపించాలని సూచించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, మహిళా సభ్యులు డాక్టర్ పాల్వాయి సౌజన్య, డాక్టర్ సూర్యకుమారి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథిరెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో డెబోరా, సూపర్‌వైజర్లు ఉషారాణి, పద్మ, సులోచన పాల్గొన్నారు.

## రేపు కుల వృత్తుల రుణాల చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న చేతి కుల వృత్తుల రుణాల చెక్కులను గౌవర పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 300 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. రేపు గురువారం ఉదయం 10 గంటలకు పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల సంబంధిత అధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయ మార్కెట్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతు బంధు కన్వీనర్లు, బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, యూత్, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,లబ్ధిదారులు తప్పకుండా హాజరుకాగాలరని అన్నారు.

# గృహలక్ష్మికి మూడు రోజులు.. వైన్స్ టెండర్లకు 15 రోజుల గడువా.!

## బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** లక్షల మంది పేదలతో ముడిపడి ఉన్న "గృహలక్ష్మి "పథకానికి మూడు(3)రోజులే గడువు ఇవ్వడమే కాకుండా దరఖాస్తుకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు జత చేయాలని షరతు విధించడం వాటిని మీ-సేవ ద్వారా తీసుకోవాల్సి ఉండడంతో కనీసం వారం రోజులు పడుతుందని దీంతో మూడు రోజుల్లో దరఖాస్తు ఎలా చేసుకుంటారని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి పేదవాడికి పక్కా ఇల్లు కట్టించాలనే ఆలోచన రాని రాష్ట్ర ప్రభుత్వానికి తీరా ఎన్నికలు పట్టుమని నాలుగు నెలలు కూడా లేవు, ఇప్పుడు మీకు గృహలక్ష్మి పథకం గుర్తుకు రావడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే తప్ప మీకు ప్రజల పైన చిత్తశుద్ధి లేదని అర్థమైందన్నారు. ఈ రోజులలో మూడు లక్షలకు ఒక ఇల్లు తయారవుతుందా.? ఆ ఇంటిలో మీరు ఉండగలరా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలకు, ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకున్న పేదల కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధుతో పాటు బీసీబంధు, మైనారిటీ బంధులలో లబ్ధిదారుల ఎంపికను ఎమ్మెల్యే కనుసన్నల్లో కాకుండా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. గృహలక్ష్మి పథకానికి గతంలో ఇంట్లో ఎవరి పేరున భూమి ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పి నేడు కేవలం మహిళ పేరున భూమి ఉన్న వారే చేసుకోవాలని ఆంక్షలు విధించడం సరికాదని త్వరలో సరైన మార్గదర్శకాలు రూపొందించి దరఖాస్తు చేసుకునే గడువును పెంచాలని బీజేపీ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుందని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వెన్నముక యువజన కాంగ్రెస్

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రంలోని వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, వరంగల్ తూర్పులో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ హాజరై యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం హనుమకొండ చౌరస్తాలో భారీ కేకు కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేపల్లె రంగనాథ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ యువజన కాంగ్రెస్ తో యువ జనులను ఏకం చేశారని కుటుంబ నియంత్రణ, మొక్కల పెంపకం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువకుల పాత్ర ఉండాలని ఓటు హక్కును 18ఏళ్లకు తగ్గించారని, 4కోట్ల మంది యూత్ కాంగ్రెస్ సభ్యులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని దేశాభివృద్ధి యువతతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ కు వెన్నముక యూత్ కాంగ్రెస్ అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గడప గడపకు తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ రావు, వరంగల్ పశ్చిమ అధ్యక్షుడు కొడిపాక గణేశ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై భాస్కర్, కత్తుల కవిత, ఓబీసీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ ధనరాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ముప్పిడి శ్రవణ్, సెక్రటరీ ప్రమోద్, యూత్ డివిజన్ ప్రెసిడెంట్స్ సంజయ, హసన్, అఖిల్, యువజన కాంగ్రెస్ నాయకులు అఫ్రోజ్, భారమమ్, టింకు, రాజు, వీరన్న, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో సంరక్షణ పద్ధతులు అవలంబించాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పత్తి పంటలో సమగ్ర సంరక్షణ పద్ధతులు అవలంబించాలని ప్రజ్వల్ ఎఫ్.పీసీఎల్ టెక్నికల్ కోఆర్డినేటర్ కుమారస్వామి అన్నారు. శాయంపేట క్షేత్ర కార్యాలయంలో అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పత్తి పంటలో సంరక్షణ పద్ధతులైన భౌతిక, యాంత్రిక, జీవ, రసాయన పద్ధతులను అవలంబించడం వల్ల నేల ఆరోగ్యంగా కాపాడుకోవచ్చునని, దీని ద్వారా రైతుకు పెట్టుబడి ఖర్చు అదా చేసుకోవచ్చున్నారు. అదేవిధంగా శాయంపేట గ్రామ రైతు ముస్లింలు పంటలను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో గతం పది రోజుల క్రితం కురిసినటువంటి వర్షాల వల్ల నేల గడుసు పారిపోవడం వల్ల మొక్కలు ఎదిగే అటువంటి పరిస్థితి లేదని అన్నారు. వీటికి అంతర కృషి చేసి 19.19.19 లాంటి ద్రావణాలను పిచికారి చేయాలని సూచించారు, అట్లాగే భూసార పరీక్షలు ఆధారంగానే ఎరువులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ ప్రజ్వల్ పియు మేనేజర్ బత్తిని శ్రీనివాస్ శాయంపేట, రేగొండ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్తు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మి యువత ఊడిగం చేసి మోసపోయారని, కాంగ్రెస్ తోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమలాపురం రమేష్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ జాతీయ రహదారి వద్ద 69వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమలాపురం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ కోసం యువత ముందుండి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేస్తుండడంతో చలించి పోయిన ఏఐసీసీ అధ్యక్షురాలు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారన్నారు. కేవలం కల్వకుంట్ల కుటుంబానికే ఉద్యోగాలు తప్ప యువతకు ఒరిగిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ నేతల మోసాలు గ్రహించి యువత కాంగ్రెస్ పార్టీకి గెలుపు కోసం ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకే సంవత్సరంలో 2లక్షల ఉద్యోగాలు, నెలకు 4వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోతే గోసపడతామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రజినీకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్, ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రఘుపతి, ప్రధాన కార్యదర్శి రఘుపతి, చిదిరాల శ్రీనివాస్‌రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఖాజా, కమలుద్దీన్, ప్రశాంత్, సిలువేరు రాజు, రాజకుమార్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ను బుధవారం 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు . ఈ సందర్భంగా 57వ డివిజన్ లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే తో చర్చించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయిని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు.

## వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయండి

### మున్సిపల్ ఆఫీస్ ముందు సీపీఎం ధర్నా




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయాలని బుధవారం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సుర్ణపు సోమయ్య పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో మూడు నెలల నుంచి వీధి దీపాలు వెలుగక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్ ఇక్కడ అధికార పార్టీ మినిస్టర్, ఎంపీ ఎమ్మెల్యే పట్టణంలోనే ఉంటారని, వారు వీధి దీపాలు పెట్టించడంలో ఫెయిలయ్యారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వీధిదీపాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మిషన్ భగీరథ నీరు నాలు గైదు రోజులకు ఒకసారి ఇస్తున్నారని, నీళ్లు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, 30 సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులైనుకు మిషన్ భగీరథ పైప్ లైన్ కలపడం వలన ప్రెషర్ కు పైపులు పగిలి వృధాగా నీళ్లు రోడ్డుమీద పోతున్నాయని మండిపడ్డారు. వెంటనే కొత్త పైపులైను వేసి రోజు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను సమీకరించి మున్సిపాలిటీని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, హేమా నాయక్, రావుల రాజు, తోట శ్రీనివాస్, తజ్జు, రాము, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమకారుడికి సత్కారం



**వరంగల్ వాయిస్, రేగొండ :** క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం బుధవారం రేగొండ మండలం మడతపల్లి గ్రామంలో నివాసముంటున్న పంచగిరి నర్సయ్య స్వాతంత్ర్య సమరయోధుడిని శాలువా, పూలమాల, స్వీట్, మెమెంటోతో అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు స్వాతంత్ర్య సమరయోధుడు పంచగిరి నర్సయ్యతో అప్పటి క్విట్ ఇండియా ఉద్యమాన్ని గుర్తుచేసుకుని వారి అనుభవాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీపీ సీఈఓ విజయలక్ష్మి, సీపీఓ శామ్యూల్, ఎంపీడీవో గొడిశెల సురేందర్ గౌడ్, ఎంపీఓ, గడ్డం రాంప్రసాద్ రావు, రేగొండ డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ షఫీ, పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ సహాయకులు సతీష్, రంజిత్ కుమార్, సర్పంచ్ కుసుంబా రంజిత్, పంచాయతీ కార్యదర్శి సునీల్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టివేత



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ సిబ్బంది అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటికను పట్టుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు అదనపు ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ వెంకటేశ్వర బాబు, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు జగదీష్, క్రాంతి కిరణ్‌లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా ఎస్సై క్రాంతికిరణ్, కానిస్టేబుల్ యాకసాయిలు, రఘుమోహన్‌లు రివార్డ్స్ అందుకున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## నూతన గ్రామపంచాయతీగా బాల్య తండా



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** కురవి మండలం ఉమ్మడి నేరడ గ్రామపంచాయతీలోని బాల్య తండా, చంద్రు తండాలను కలుపుతూ నూతన బాల్య తండాను గ్రామ పంచాయతీగా ప్రకటించిన సందర్భంగా రెండు తండాల ప్రజలు కలిసి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ లను కృతజ్ఞతలు తెలుపుతు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కురవి ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ తండా ప్రజల కోరిక మేరకు ప్రత్యేక గ్రామపంచాయతీ చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు తండా ప్రజలు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్, స్థానిక వార్డ్ మెంబర్స్ ధారవత్ రవికుమార్, భూక్య వినోద, నాయకులు భూక్య కొండయ్య, భూక్య వెంకట్, బానోతు రాందాస్, భూక్య సుఖ్య నాయక్, బానోతు ధర్మ, లక్కు, హరి, ధారవత్ బాలు, భూక్య రమేష్, భూక్య రంగన్న, భూక్య చంద్రశేఖర్, ధారవత్ శేఖర్, సేవాలాల్ సేన ఇంచార్జి భూక్య నరేష్, భూక్య శంకర్, బాదావత్ మహేందర్, భూక్య సోంల, భూక్య మల్చుర్, భూక్య విజయ్, భూక్య కోటేశ, తండా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# 14న బల్దియా ముట్టడి

## నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, ఇచ్చిన హామీలను విస్మరించినందుకు నిరసనగా ఈ నెల 14 న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, హనుమకొండ జిల్లా ముఖ్య నాయకులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ నెల 14 న నిర్వహించబోయే కార్పోరేషన్ ముట్టడిపై నాయకులతో సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై ఎన్ని పోరాటాలు చేసిన, ఉద్యమాలు చేసిన కూడా వారికి దున్నపోతు మీద నీళ్ళు పోసిన చందంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అనేక రకాల హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది. ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిని, పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. అందుకే ప్రజల కోసం ప్రజల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని, అందులో భాగంగా ఈ నెల 14న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగిందని తెలిపారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను, యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను నాయిని ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా గాయకుడు గద్దర్,సియాసత్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, మైనారిటీ నాయకులు మహమ్మద్ అంకూస్, ఖాజమోహినుద్దిన్, ఎంపీ సమత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి పనిచేద్దాం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** బీజేపీ ఆత్మకూర్ మండల కార్యవర్గం సమావేశం బుధవారం స్థానిక జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయిలో, మండల స్థాయిలో చేయవలసిన కార్యక్రమాలను వివరించి సంస్థాగతంగా పార్టీని తెలంగాణలో అధికారం తీసుకువచ్చేలా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోలుగూరి భిక్షపతి, కాచం గురు ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, మండల అధ్యక్షుడు ఇర్సండ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఆర్టీఐ కన్వీనర్ శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, పూజారి రవి, ఓబీసీ అధ్యక్షుడు వెలదే సదానందం, బీజేవైఎం అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కార్యదర్శులు తిప్పని రాంబాబు, రవ్వ శివప్రసాద్, నన్నెబోయిన రమేష్, భయ్యా పైడి, మోరే రాజేశ్వరరావు, బూత్ అధ్యక్షులు కోరుకొప్పుల ప్రశాంత్, భయ్యా మాలగం పోగుల యాదగిరి, కొలగాని రాజు, మాదిరెడ్డి సురేందర్,, వేముల సురేష్, పీసాల సాంబయ్య, భయ్యా సాంబయ్య, శానబోయిన రాకేష్, కొలగాని సుధాకర్, భలభద్ర సాయిరామ్, వంగ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగొటి సోమేశ్వరరావు, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శామకూరి ఐలయ్య, బిజ్జాల అనిల్, ధరావత్ జైసింగ్, దొంగరి శంకర్ ,కర్నెనాగరాజు, జలీల్,సురేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరె కులస్తులకు సముచిత స్థానం కల్పించాలి

**పరకాల అసెంబ్లీ టికెట్ నాగుర్లకు ఇవ్వాలి**

**కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి**



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** ఆరె కులస్తులకు సముచిత న్యాయం కల్పించాలని అరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆరె కుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23జిల్లాలలో ఆరె కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. 20 నియోజకవర్గాలలో 20వేల పైచిలుకు ఓట్లతో ఆరె కులస్తులు ఉన్నారని, ఒక పార్టీ నుంచి అభ్యర్థి గెలవాలంటే ఆరె కులస్తుల ఓట్లు అతి ప్రాధాన్యం అని అన్నారు. గెలుపోటములను శాసించేది ఆరె కులస్తుల ఓట్లే అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో 2001 నుంచి పనిచేస్తున్నటువంటి నాగుర్ల వెంకటేశ్వర్లుకు పరకాల టికెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఇస్తానని ఇవ్వలేదని, మొన్న మేయర్ కూడా ఇస్తానని చివరి వరకు ఇవ్వలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆరెలపై ఇంత కక్ష ఎందుకని ఆవేదన వ్యక్తం చపేశారు. పార్టీని నమ్ముకొని పార్టీ జెండాలు మోసినటువంటి వారిని పార్టీ పక్కన పెడుతుందన్నారు. కండువాలు మార్చుకొని ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చట్టసభల్లో ఆరె కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరె కులస్తులలో జిల్లాలలో ఉన్న విద్యార్థి, ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరె కులస్తులు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలలో ఆరె కులస్తులకే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ టికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్కువ శాతం ఉన్న కులస్తులకు పెద్దపీట వేస్తున్నారని ఎక్కువ శాతం ఉన్నటువంటి ఆరె కులస్తులను పక్కన పెడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ బీఆర్ఎస్ పార్టీ ఆరెలకు స్థానం కలిగించకపోతే ఆరేలంతా ఐక్యతగా పనిచేసి, ఆరెలకు పెద్దపీట వేస్తున్నటువంటి పార్టీలకే మద్దతు ఇస్తారని తెలిపారు. మాకన్నా తక్కువ జనాభా ఉన్నటువంటి కులానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మేయర్ లాంటి పదవులను ఇచ్చారని, ఆరెలకు మాత్రం మొండి చేయి చూపించారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి ఊరూరా జెండా గద్దెలు నిర్మించి తెలంగాణ నినాదాన్ని పల్లె పల్లెకు మోసుకెళ్లిన ఉద్యమకారుడు నాగుర్ల వెంకన్న అని అన్నారు. పార్టీకి విధేయుడుగా ఉన్నటువంటి నాగుర్ల వెంకన్నను చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిగించేలా చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల విద్యావంతుల వేదిక సలహాదారు పేర్వాల లింగమూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగే రాజు, జిల్లా నాయకులు కోలే కృష్ణ, గైకాడి స్వామి, అశోక్, యుగేందర్, నాగరాజు, అంబీరు శ్రీకాంత్, మోహన్, రాజేంద్రప్రసాద్ పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ వ్యతిరేక విధానాలపై పోరాడండి

## వరంగల్ చౌరస్తాలో వామపక్షాల ధర్నా




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గిరిజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ నిరసన కార్యక్రమం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు వరంగల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.దఈ ధర్నాలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు మోడీ , ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆదివాసీ చట్టాలను హక్కులను రక్షించాలని ఆదివాసులపై జరుపుతున్న దాడులను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ మానవ హక్కుల వేదిక నాయకులు బండి కోటేశ్వరరావు లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలపై పోరాడాలని వారు అన్నారు. సామ్రాజ్యవాద దేశాలకు బహుళ జాతి కంపెనీలకు బడా దోపిడిదారులైన అంబానీ, అదానీలకు అనుకూలంగా ఈ పార్లమెంటు సమావేశంలో 1980అటవీ హక్కుల చట్టంకు సవరణ చేసి 12 కోట్ల ఆదివాసి ప్రజలను అడవి నుంచి గెట్టివేసే దుర్మార్గమైన పద్ధతులకు పాల్పడుతున్నదని వారు విమర్శించారు. భారత రాజ్యాంగంలో ఉన్న ఆదివాసీ ప్రజల హక్కులను కాపాడే 56 షెడ్యూల్ లను పనికిరాకుండా చేసి అటవీ సంపద ఖనిజ సంపద మొత్తంగా వారికి దారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ చట్టం రాకముందే గత మే నెలలో మణిపూర్ రాష్ట్రంలో ఇంటర్నెట్ ప్రసారాలను బంద్ చేసి మోడీ ప్రభుత్వం గిరిజనులను ఊచ కోత కోసిందని, ఇక ఈ చట్టం వస్తే మాతృభూమిలో పరాయి వారీగా జీవించే స్థితికి ఆదివాసులను నెట్టివేసినట్టేనని వారు అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం, కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీ టీమ్ గా వ్యవహరిస్తూ చట్ట సవరణకు మద్దతు తెలిపిందని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలు చట్టాలపై పోరాడుతున్న ఆదివాసీలకు మద్దతుగా నిలబడి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు బన్న నర్సింగం, జన్నారం రాజేందర్, ఇనుముల కృష్ణ, సాంబయ్య, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు సుమన్, విష్ణు, హరిబాబు, బాషిపాక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు చేయూతనివ్వండి..

**తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ముగ్గురు పిల్లలు**

**దాతల కోసం ఎదురు చూపు**

**వరంగల్ వాయిస్, మరిపెడ:** తల్లితండ్రుల మృతితో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. మరిపెడ మండలంలోని గాలి వారి గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ముగ్గురు పిల్లలు అనాథలుగా మారడం అందరి హృదయాలను కలిచి వేసింది. అన్నం పెట్టేదెవరు..వారి బాగోగులను చూసుకునేదవ్వరని గ్రామస్తులు కంటతడి పెడుతున్నారు. గ్రామానికి చెందిన ఎడెల్లి ఉమారాణి గత రెండు సంవత్సరాల క్రితం మూడవ కాన్పు అనంతరం పీహెచ్ సీలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయుంచుకోని, ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం వల్ల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మృతి చెందింది. భవన నిర్మాణ రంగంలో పెయింటింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న ఏడేల్లి ఉపేందర్ ప్రమాదవశాత్తు బాత్ రూమ్ లో జారిపడి మృతి చెందడంతో ఆ ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలారు.

**నిరుపేద వృద్ధుల వద్ద చిన్నారులు..**

తల్లిదండ్రులు మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు నిరుపేదలైన నానమ్మ తాతయ్యలైన అంజమ్మ వీరయ్య వద్ద ఉంటున్నారు. కొడుకు మృతి చెందడంతో నిరు పేద వృద్ధులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఆ వృద్ధ దంపతులకు వ్యవసాయ భూమి కూడా లేదు. వారి పోషణ వెల్లదీయాడానికే ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ముగ్గురు పిల్లలకు చదువులు, వారిని పెంచి పోషించాలంటే



ఇబ్బందిగా మారిందని, ప్రభుత్వం, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకొని వారికి సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 09, ఆగస్టు 2023
www.warangalvoice.net

# కార్మిక సమస్యల పరిష్కారానికి లేబర్ ఆఫీస్

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లాలోనీ కార్మిక సమస్యల పరిష్కారానికి సహాయ కార్మిక అధికారి కార్యాలయం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి లోని మంజూరునగర్ లో ఎన్ ఆర్ సీ భవనంలో ఏర్పాటుచేసిన నూతన సహాయ కార్మిక అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ భవష్ మిశ్రా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో లేబర్ కార్యాలయం లేకపోవడం వల్ల 30కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, ఈ ఇబ్బందిని తొలగించేందుకు ప్రభుత్వం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కార్మిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రస్తుతం సహాయ కార్మిక అధికారి కార్యాలయ నిర్వహణకు తాత్కాలిక ఏర్పాటు చేశామని, ఒక నెల సమయంలో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభమవుతుందని, అక్కడ మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు లేబర్ కార్యాలయానికి స్థలం అందిస్తామని, కుల సంక్షేమం కొరకు కార్మిక భవనం నిర్మాణానికి ఎకరం స్థలాన్ని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లిలో ఉన్న సింగరేణి కార్మికులు జెన్ కో కార్మికులు భవన నిర్మాణ కార్మికులకు సహాయ కార్మిక అధికారి కార్యాలయం ఉపయోగపడుతుందని, వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో కార్మికుల కోసం రెండు అడ్డాలు ఏర్పాటు చేయాలని, కార్మికుల అడ్డా వద్ద వారు కూర్చునేందుకు వీలుగా షెడ్ టాయిలెట్ సౌకర్యంతో ఏర్పాటు చేయాలన్నారు. దాని దిశగా జిల్లా కలెక్టర్ తో సహాయ కార్మిక అధికారి సమన్వయం చేసుకొని కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్మికుల కు ప్రభుత్వం నుంచి అందించే వివిధ పథకాలు, పరిహారం క్లెయిమ్ సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భవన నిర్మాణ పనుల్లో 1% సెజ్ విధించి కార్మికుల అభ్యున్నతి కోసం ఫండ్ ఏర్పాటు చేశామని, అందులో అవసరమైన మేర నిధులు అందుబాటులో ఉన్నందున కార్మిక సమస్యలను సత్యం పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ కమిషనర్ సామ్యూల్, జాయింట్ కమిషనర్ సునీత, కార్మిక అధికారి వినోద వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ కల్పన దేవి తనయుల ఆస్తి తగాదా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ ఎంపీ కల్పన దేవి తనయుల మధ్య ఆస్తి తగాదా నెలకొంది. అన్న డాక్టర్ నరసింహారెడ్డి తనకు ఆస్తి పంచివ్వడం లేదంటూ అన్న ఇంటి ముందు కూర్చొని తనకు న్యాయం చేయాలంటూ తమ్ముడు జయసింహారెడ్డి కుటుంబం నిరసన తెలిపారు. తనకు న్యాయపరంగా రావాల్సిన ఆస్తి ఇవ్వడం లేదంటూ తమ్ముడు జయసింహారెడ్డి ఆరోపిస్తున్నారు. పోలీసుల రంగ ప్రవేశం చేసి సీపీ దగ్గరికి నరసింహారెడ్డిని పిలిపించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో జయసింహారెడ్డి నిరసనను విరమించుకున్నారు.

# మద్యం షాపుల టెండర్ల తీరు పరిశీలన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మద్యం షాపులను కేటాయించేందుకు చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శశాంక బుధవారం సందర్శించి పరిశీలించారు. ఐడీఓసీలోని మొదటి అంతస్తులో మహబూబాబాద్, తొర్రూరు, గూడూరులకు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డీఆర్డీఓ సన్యాసయ్య, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య, బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి నరసింహ స్వామిలతో కలిసి దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు కిరణ్ కుమార్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కౌంటర్ల తీరును కేటాయించిన సిబ్బంది విధులను హెల్ప్ డెస్క్ ఏర్పాట్లను కలెక్టర్ కు వివరించారు. తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయిస్తూ దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఏఐఎస్ఎఫ్ నేతలపై దాడిని ఖండిస్తున్నాం

## జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ అన్నారు. ఏఐఎస్-ఎఫ్రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాల కోరితే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ సెక్రటేరియట్ ముట్టడికి తలపెట్టి ముందుకు సాగుతున్న సందర్భంలో విద్యార్థి నాయకులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహమాన్, రాష్ట్ర నాయకులపై బూతు మాటలతో, పిడుగుద్దలతో గుద్దుతూ సెక్రటేరియట్ వద్దకు మీరు రావద్దంటూ మీడియా ఉందన్న విచక్షణ కూడా లేకుండా ఆగ్రహంతో ఊగిపోతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని, మానవ హక్కులను తుంగలో తొక్కి, ఫ్రెండ్లీ పోలీసులను గాలికి వదిలేసి అకారణంగా అన్యాయంగా విద్యార్థి నాయకులను పై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఈ దాడికి పాల్పడిన డీసీపీ వెంకటేశ్వరరావును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే హ్యూమన్ రైట్స్ కమిషన్ ను సంప్రదిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# పెట్రోల్ బంక్ నిర్వహణ తీరుపై కస్టమర్ల ఆగ్రహం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొయ్యూరు ప్రధాన రహదారిపై గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నిర్వహణ తీరుపై వినియోగ దారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వినియోగ దారులు విలేకరులతో మాట్లాడుతూ కొయ్యూరు పెట్రోల్ బంక్ లో నిర్వహణ తీరు సరిగా లేదని, కనీస సౌకర్యాలు కూడా లేవని, బంక్ లో ఒక రోజు పెట్రోల్ , డీజిల్ ఉంటే మరో రోజు ఉండటం లేదని, అసలే వ్యవసాయ సీజన్ కావడంతో రైతులతో పాటు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంక్ లో డిజిటల్ పేమెంట్ సిస్టమ్ లేదని, డబ్బులు నగదు రూపంలో ఇస్తేనే తీసుకుంటున్నారని, బంక్ నిర్వహణ పై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి బంక్ యాజమాన్యం పై చర్యలు తీసుకొని బంక్ నిర్వహణ సరిగా జరిగేలా చూడాలని వినియోగ దారులు కోరుతున్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ వాయిస్,కాటారం:** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. బుదవారం కాటారం మండలంలోని ప్రధాన కూడలిలో యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిదనీ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, దేశ స్థాయి వరకు అన్ని వర్గాల యువతకి రాజకీయ పరంగా ఎదగడానికి తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ వేదిక అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మి రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, సర్పంచ్ లు అంగజాల అశోక్, కోడి రవికుమార్, నేతలు కడారి విక్రమ్, చీమల రాజు, కొట్టే ప్రభాకర్, దేవేందర్ యాదవ్, చీకట్ల సిరోజ్ గౌడ్, కసగొని శశి, జాడి రాజేష్, హైమధ్, సంపత్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ కవిత

## కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కలిసిన ఎంపీ

## జర్నలిస్టుల రైల్వేరాయితీలపై తక్షణ చర్యలు తీసుకోండని వినతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జర్నలిస్ట్ లకు రైల్వే ప్రయాణంలో లభించే రాయితీలను పునరుద్ధరించాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఎంపీ మాలోత్ కవిత ప్రత్యేకంగా కలిసి కోరారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ రైల్వే ప్రయాణంలో జర్నలిస్ట్ లకు లభించే రాయితీ కరోనా తర్వాత నిలిచిపోయిన అంశాన్ని ఢిల్లీలో ఉన్న ఎంపీ కవిత దృష్టికి నిన్న తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన కవిత బుధవారం రైల్వేమంత్రి ని కలిశారు. జర్నలిస్ట్ ల సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ పక్షాన కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ మాలోత్ కవితకు పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్ట్ లు ధన్యవాదాలు తెలిపారు.

# ఆకట్టుకున్న యువ ఉత్సవం




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యూత్ అధికారి చింతల అన్వేష్ ఆధ్వర్యంలో జాతీయ యువ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుర శ్యామ్ ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పుల్లా కర్ణాకర్ పాల్గొని మాట్లాడుతూ యువత,




చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ యవ్వనంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని దాని సాధన కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలలో నిర్వహించిన పోటిలలో విజేతలను ప్రకటించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఇసం నారాయణ, జిల్లా ఉపాధి కల్పనా అధికారి శ్యామల, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, మునిసిపల్ చైర్ పర్సన్ వెంకట రాని సిద్దు, లెక్చరర్లు, యువత, విద్యార్థులు, నృత్య కళాకారులు, ఆర్టిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్



టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ హీరోయిన్ ఎవరు అంటే ముందుగా వినిపించేది శ్రీలీల పేరే. చాలా మంది హీరోలు తమ సినిమాలు ప్రకటిస్తున్నారు. అయితే, అన్ని సినిమాల్లోనూ కామన్ గా వినిపిస్తున్న పేరు మాత్రం శ్రీలీల. అందరు హీరోలు తమ పక్కన హీరోయిన్ గా శ్రీలీలే ఉండాలని అనుకుంటున్నారు. అందుకే, స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకు అన్ని సినిమాల్లోనూ ఆమె నటిస్తోంది. ఆమె చేతిలో దాదాపు ఇప్పుడు పదికి పైగా సినిమాలు ఉండటం విశేషం. అందరూ హీరోలు తమ సినిమాల్లో శ్రీలీలే ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో, ఆమె తన బిజీ షెడ్యూల్ తో అన్ని సినిమాల్లోనూ నటిస్తూ, అదరగొడుతోంది. కేవలం శ్రీలల కాల్షీట్స్ కారణంగానే ఆలస్యమౌతున్న సినిమాలు కూడా ఉన్నాయి. దీనిని బట్టి ఆమె డిమాండ్ ఎలా ఉందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు.అయితే, ఆమెకు అంత క్రేజ్ ఉండటానికి ఆమె డ్యాన్స్ కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ కి విపరీతమైన క్రేజ్ ఉంది. ఎంత కష్టమైన స్టెప్ అయినా, సులభంగా వేసేస్తుంది. ఆమెతో కలిసి డ్యాన్స్ వేయడం అంత సులభం కాదు. అయితే, డ్యాన్స్ వచ్చినవారితోనే వేస్తేనే కదా మజా వచ్చేది అందుకే, చాలా మంది హీరోలు శ్రీలలతో ఒక్క స్టెప్ అయినా వేయాలని అనుకుంటున్నారు.

ఇదిలా ఉండగా, శ్రీలీల ప్రస్తుతం నితిన్ తో కలిసి ఎక్స్ ట్రా మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీని నితిన్ తన సొంత బ్యానర్ లో తెరకెక్కిస్తున్నారు. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా, ఈ మూవీ నుంచి తాజాగా ఓ పాటను విడుదల చేశారు. భారీ బ్జడెట్ తో నిర్మితమవుతున్న ఈ సినిమా నుంచి తాజాగా 'డేంజర్ పిల్లా పిల్లా' అనే ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. కాగా ఈ మూవీలో ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఈ సాంగ్ ని ప్రమోట్ చేయడానికి శ్రీలీల, శేఖర్ మాస్టర్ ముందుకు వచ్చారు. ఈ పాటను సూపర్ గా ఎవరైనా రీల్స్ చేయండి అంటూ ఆఫర్ ఇచ్చారు. ఈ సాంగ్ రీల్ సూపర్ గా చేస్తే, ఆ వీడియోని ఆదిత్య మ్యూజిక్ అఫీషియల్ లో షేర్ చేస్తామని చెప్పారు. అయితే, రీల్ చేసిన తర్వాత డేంజర్ పిల్లా కాంటెస్ట్ అంటూ ట్యాగ్ చేయమని చెప్పారు. దానితో పాటు శేఖర్ మాస్టర్ తో కలిసి శ్రీలీల డ్యాన్స్ వేస్తున్న వీడియోని షేర్ చేశారు.

## మహేశ్ బాబుకు బర్త్‌డే విషెష్

### గుంటూరు కారం నుంచి పోస్టర్ రిలీజ్

సూపర్ స్టార్ మహేష్ బర్త్ డే సందర్భంగా ఆయన నటిస్తున్న గుంటూరు కారం సినిమా నుంచి ఒక క్రేజీ పోస్టర్ రిలీజ్ చేశారు. అంతేకాదు ఈ పోస్టర్ తో పాటు రిలీజ్ డేట్‌ని కూడా మరోసారి కన్ఫర్మ్ చేశారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇక మహేష్ 1975 ఆగష్టు 9న మహేష్ మద్రాసులో జన్మించారు. మహేష్ పుట్టిన నాటికే సూపర్ స్టార్ కృష్ణ 100 సినిమాలకు పైగా చేశారు. ఇక మహేష్ ఆరేళ్ల వయసులోనే కెమెరా ముందు నటించాడు. నీడ తర్వాత కృష్ణ నటించిన పోరాటం సినిమాలో కూడా మహేష్ చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు. సమ్మర్ హాలీడేస్ రాగానే షూటింగ్స్ లో పాల్గొనే మహేష్ అలా సమ్మర్ సెలవుల్లోనే గూఢచారి 117, ముగ్గురు కొడుకులు, కొడుకు దిద్దిన కాపురం, బజార్ రౌడీ సినిమాలు చేశాడు. తొలుత సినిమాలపై ఆసక్తి చూపించగా రాజకుమారుడుతో మహేష్ ని హీరోగా ఇంట్రడ్యూస్ చేశారు సూపర్ స్టార్ కృష్ణ. మహేష్ బాబు ఇప్పటివరకు ఒక రీమేక్ సినిమాను కూడా చేయలేదు. దాదాపు టాలీవుడ్ లో ఇలా రీమేక్ చేయని హీరో ఆయన ఒక్కరే అని చెప్పొచ్చు. ఇక హీరోగానే కాదు నిర్మాతగా కూడా తన టేస్ట్ చూపిస్తున్నారు మహేష్. అడివి శేష్ తో మేజర్ సినిమా నిర్మించి హిట్ అందుకున్నారు. సూపర్ స్టార్ కృష్ణ 350కి పైగా సినిమాలు చేయగా ఆయన బెస్ట్ యాక్టర్ గా ఒక్క నంది అవార్డ్ కూడా అందుకోలేదు. కానీ మహేష్ మాత్రం నటించిన 27 సినిమాల్లోనే 8 నందిలను అందుకున్నారు. మహేష్ నటించిన రాజకుమారుడు, నిజం, అతడు, దూకుడు, శ్రీమంతుడు, మురారి, టక్కరి దొంగ, అర్జున్ సినిమాలకు నంది అవార్డ్ అందుకున్నారు.



## రణ్‌వీర్ సింగ్ డాన్-3



బాలీవుడ్‌లో డాన్ సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. పదిహేడేళ్ల కిందట ఈ సిరీస్‌లో వచ్చిన తొలి పార్టు బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. అప్పట్లోనే ఈ సినిమా వంద కోట్ల మార్క్‌ను టచ్ చేసి హిందీనాట సరికొత్త రికార్డులు సృష్టించింది. అంతేకాదు అప్పట్లో ఈ సినిమాకైన బ్జడెట్ అక్షరాల రూ.38 కోట్లు. ఇక ఆ తర్వాత ఐదేళ్లకు ఈ సినిమాకు సీక్వెల్ వచ్చింది. డాన్-2:ది కింగ్ ఈజ్ బ్యాక్ అంటూ వచ్చిన ఈ సినిమా షారుఖ్‌ను రెండొందల కోట్ల క్లబ్‌లో చేర్చింది. ఈ రెండు సినిమాలకు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహించాడు. ఇక తాజాగా ఈ సిరీస్‌లో మూడో ఇన్‌స్టాల్లేషన్‌గా డాన్-3ను సిద్ధం చేస్తున్నాడు. అయితే ఈ సారి డాన్‌గా రణ్‌వీర్ సింగ్‌ను చూపించబోతున్నాడు. కొత్త శకం ప్రారంభం అంటూ ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశాడు. అందులో రణ్‌వీర్ డాన్ మేకోవర్‌ను చూపించారు. లైటర్‌తో సిగర్ వెలిగించుకుంటూ డాన్ అని చెప్పడం గ్లింప్స్‌కే హైలేట్‌లా నిలిచింది. ఫర్హాన్ దాదాపు పుష్కర కాలం తర్వాత మెగా ఫోన్ పడుతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. వీలైనంత త్వరగా షూటింగ్ స్టార్ట్ చేసి వచ్చే ఏడాది చివరి కల్లా షూటింగ్‌ను పూర్తి చేయనున్నారట. ఆపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషన్‌లు గట్రా ప్లాన్ చేసి 2025లో సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. రితేష్ సిద్వాని, ఫర్హన్ అక్తర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో రూపొందుతుంది.

# వ్యక్తి దారుణ హత్య

## కుటుంబ కలహాలే కారణం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని కామారెడ్డి గూడెంలో రామిండ్ల నాగరాజును దారుణ హత్య చేసి శవాన్ని సెప్టిక్ ట్యాంకులో వేసి పూడిచ్చిన ఘటన మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. దేవరుపుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత అబ్బా సాయిలు, చింత లచ్చమ్మల కుమార్తె శైలజతో కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన రామిండ్ల నాగరాజుతో 25ఏళ్ల క్రితం వివాహం జరిగింది. చింత అబ్బ సాయిలకు శైలజ ఏకైక కుమార్తె కావడంతో అల్లుడు నాగరాజును ఇల్లరికం తెచ్చుకున్నాడు. భార్య భర్తల మధ్య అప్పుడప్పుడు తరచుగా గొడవలు జరిగేవి. సోమవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరగగా అత్త మామల తోపులాటలో నాగరాజు మరణించాడు. ఈ విషయాన్ని కప్పిపుచ్చడం కోసం కుటుంబ సభ్యులు కలిసి శవాన్ని సెప్టిక్ ట్యాంకులో పూడ్చి వేశారు. నాగరాజు రెండు రోజులుగా కనబడక పోవడంతో చుట్టుపక్కల కుటుంబీకులు ఆరా తీయగా మృతుడి బార్య శైలజ భర్తను చంపి సెప్టిక్ ట్యాంకులో పూడ్చామని రోదిస్తుడంతో విషయం బయట పడింది. మృతుడికి ఇద్దరు కుమారులు కిరణ్, తేజ ఇద్దరు కుమార్తెలు అశ్విత, తేజశ్రీ ఉన్నారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, ఎస్సై శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అవయవ దానానికి అంగీకారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాజ హితం కోరి తన మరణానంతరం అవయవ, దేహదానం చేస్తానని రామన్నపేటకు చెందిన 70 సంవత్సరాల చెట్ల వీర కుమారి హామీ పత్రం ఇచ్చారు. అవయవ దాన వారోత్సవాల సందర్భంగా దేహదానానికి ముందుకు వచ్చిన ఆమెకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మరణానంతరం 8 గంటల్లోపు నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అందులకు చూపు లభిస్తుందని, పార్థీవ దేహ దానంతో భావి వైద్యులకు శాస్త్ర పరిశోధనకు తోడ్పడుతుందని, అవయవ దానంతో ఎనిమిది మంది ప్రాణం నిలుపొచ్చని అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించారు. నేత్ర, అవయవ దాతల సెల్ నెంబర్ 8790548706లో సంప్రదించాలన్నారు.

## ఎడిటర్ జహీర్‌కు జర్నలిస్టుల నివాళి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి:** సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జహీర్ అలీఖాన్ హఠాత్తుగా మృతి చెందడంతో అతని అత్మకు శాంతి చేకూరాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీ యూ డబ్ల్యూజే, ఐజేయూ జిల్లా కమిటీ పక్షాన కాకతీయ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే( ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, జిల్లా సెక్రటరీ సామంతుల శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జహీర్ అలీ ఖాన్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇలాంటి మహోన్నతమైన జర్నలిస్ట్ ప్రజా గాయకుడు గద్దర్ చనిపోతే నివాళులర్పించడం కోసం వెళ్లి అక్కడ జరిగిన తోపులాటలో హార్ట్ స్ట్రోక్ తో మరణించడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా జహీర్ అలీ ఖాన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు రచర్ల ప్రభాకర్, సమ్మయ్య గౌడ్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, తెంజు అధ్యక్షుడు సాంబయ్య, సెక్రటరీ రజనీకాంత్, సంతోష్, దేవేంద్ర చారి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జీవం ఉట్టిపడాలి

**కాళోజీ కళాక్షేత్రంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి**

**చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**కలెక్టర్‌తో కలిసి నిర్మాణ పనుల పరిశీలన**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి ఉందని, కాళోజి ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం ఉండాలని, కాళోజి కళాక్షేత్ర నిర్మాణంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులపై బుధవారం కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం వద్ద ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళోజి ప్రాముఖ్యత, విశిష్టత, చరిత్ర తెలిపేలా నిర్మాణ పనుల్లో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. కళాక్షేత్రం నిర్మాణంలో సైతం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆడిటోరియం నిర్మాణంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కాళోజి విగ్రహం, చిత్ర మాలికలకు ప్రత్యేక స్థానాలను కేటాయించాలని సూచించారు. కాళోజి కళాక్షేత్రంలో కాళోజీ ఫౌండేషన్, కవి సమ్మేళనాలా నిర్వహణకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని సూచించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆడిటోరియం, ఎంట్రెన్స్, సౌండ్ సిస్టం, సీటింగ్ పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని, కాళోజి కళాక్షేత్ర నిర్మాణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గతంలో సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కూడా సీపీఓ అజిత్ రెడ్డి, డీఈఈ రఘునందన్ రావు, కాళోజీ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు, నిర్మాణ బాధ్యులు నవీన్ పాల్గొన్నారు.

# నా మట్టి.. నా దేశం అని గర్వించాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సూచనలతో మేరీ మట్టి మేరీ దేశ్ (నా మట్టి.. నా దేశం) నినాదంతో జిల్లా నాయకత్వం నెలవారి కార్యక్రమాలను చేపట్టింది. తూర్పు నియోజకవర్గం కోఆర్డినేటర్ బాకం హరిశంకర్, పొట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ స్టేషన్ రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ త్రివిధ దళాల ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ.. నా మట్టి నా దేశం అని ప్రతి ఒక్కరూ గర్వపడాలన్నారు. దేశాన్ని సశ్యశ్యామలం చేయాలనీ చూసే దేశ ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీపై సమస్త దేశ మానవాలి ఆశీర్వాదం ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ మల్లాడి తిరుపతిరెడ్డి, కందిమల్ల మహేష్, నాయకులు రత్నం సతీష్ షా, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, అచ్చా విద్యాసాగర్, గంటా రవికుమార్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రమణారెడ్డి, కాసు శిల్ప, ఐటీ అండ్ సోషల్ మీడియా కన్వీనర్లు ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండలో..**

స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావడమే మనం వారికి అర్పించే ఘన నివాళి అని భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. ఆజాది కా అమృతోత్సవంలో భాగంగా 9 నుంచి 30 వరకు 'నా మట్టి.. నా దేశం' కార్యక్రమం నిర్వహించాలని బీజేపీ కేంద్ర శాఖ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ధైర్య సాహసాలను స్మరించుకుంటూ మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించి మనకు స్వేచ్ఛను అందించిన పోరాట యోధులను స్మరిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న నవ భారత నిర్మాణంలో భాగస్వామ్యం కావడమే వారికి మనం అర్పించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్, మాజీ సైనికుడు హరిబాబు, యువ మోర్చ నాయకులు పవన్, శ్యాం, శ్రీకాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదాన్ని కాపాడాలి




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో హౌస్ సర్జన్లుగా పనిచేస్తున్న వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్టైఫండ్ పెంచాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా విద్యార్థులు చేపడుతున్న సమ్మెకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తాగుబోతులను తయారు చేసేదానిమీద ఉన్న శ్రద్ధ ప్రాణాలను కాపాడే డాక్టర్ల విషయంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుర్వేదానికి పుట్టినిల్లు అయిన భారతదేశంలో దాని నామ రూపాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడి మంత్రులు, ప్రజా ప్రతినిధులు మొద్దు నిద్ర వదిలి వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, కార్యదర్శి టేకుమట్ల రేణుక, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, మహిళ మోర్చా నాయకురాలు బండి సుజాత, డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు, జాన్ను సుబ్రహ్మణ్యం, మోహన చారి, గొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రబెల్లి ప్రదీప్ రావు సంఘీభావం..**

గిర్మాజిపేట్ ప్రాంతంలోని ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో హౌస్ సర్జన్ గా పనిచేస్తున్న వైద్య విద్యార్థులకు వెంటనే స్టైఫండ్ పెంచాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు. బుధవారం సమ్మె చేస్తున్న విద్యార్థులకు ఆయన మద్దతు తెలిపారు. స్టైఫండ్ పెంచే వరకు విద్యార్థుల పక్షాన పోరాడుతానని భరోసా కల్పించారు. వారికి బీజేపీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోమాకుల నాగరాజు, జూలూరు నైనెష్, సంబంధిత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com